RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 336 - పేజీలు : 8- వెల : రూ : 3- శుక్రవారం 26 , ఏప్రిల్ 2024

## హై లైట్స్

### ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి పీఎం మోదీ ఫోన్.. ఈ అంశాలపై చర్చ



ఇంటర్ డెస్క్ : ప్రధాని మోదీ ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో ఫోన్లో మాట్లాడారు. ఇటలీ విమోచన దినోత్సవం సందర్భంగా ఆమెకు భారత్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ఇది ఎంతగానో తోర్పడుతుంది. ఇటలీ 79వ విమోచనోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఇటలీ ప్రధాని మెలోనీకి ఫోన్ చేశారు. ఇటలీ ప్రజలకు తన తరఫునుంచి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 2024న ఇటలీ పుగ్లియాలో జరిగే జీ7 సమ్మిట్ ఔట్ రీచ్ సెషన్స్ కు ఆహ్వానం అందించినందుకు ధన్యావాదాలు తెలిపారు. ఇటలీ ప్రెసిడెన్సీలో జరిగే ఈ సమావేశానికి ప్రపంచ దేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు.

గతంలో భారతదేశంలో నిర్వహించిన జీ7 సమావేశాల తరహాలోనే ఇది జరగనుంది. ఇటలీ ప్రెసిడెన్సీలో జరిగే జీ7 సమావేశాలు గ్లోబల్ సౌత్ కు ఎంతగానో మద్దతు ఇస్తుందని, చాలా ప్రయోజనం చేకూరుతుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిపై ఫోన్లో చర్చించినట్లు సమాచారం. ఇరుదేశాల మధ్య ఉన్న మైత్రీ బంధాన్ని, భాగస్వామ్య బలోపేతానికి ఇది ఎంతగానో దోహదపడుతుందని పునరుద్ఘాటించారు. ఇరువురు నేతలు ప్రాంతీయ అంశాల గురించే కాకుండా ప్రపంచంలోని వివిధ పరిణామాలపై కూడా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఇలా ఇరు దేశాల నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నరు. దీనిపై మోదీ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

### హైదరాబాద్‌లో ఐపీఎల్ టికెట్లు దొరకడం లేదా..



### అసలు కారణం ఇదే..

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో మొత్తం వీవీప్యాట్ స్లిప్‌లను లెక్కించాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలకు వ్యతిరేకంగా జరిగే పోరాటం ముగిసిపోదని అఖిలేష్ వ్యాఖ్యానించారు. ఇది దీర్ఘకాలిక పోరాటమని ఆయన స్పష్టం చేశారు. ఈవీఎంలపై సర్వోన్నత న్యాయస్థానం తీర్పును అందరూ అంగీకరించినా పోలింగ్ మెషీన్లకు వ్యతిరేకంగా జరిగే పోరాటం ఆగబోదని స్పష్టం చేశారు. వీవీప్యాట్, ఈవీఎంలపై ముమ్మందు సుదీర్ఘ పోరాటం సాగుతుందని అన్నారు. ప్రపంచంలోని పలు దేశాలు ఈవీఎంలను విశ్వసించడం లేదని, వాటిని ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించడాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని అఖిలేష్ పేర్కొన్నారు. ఈవీఎంల వాడకాన్ని రాజ్యాంగ విరుద్ధమని జర్మనీ సహా పలు దేశాలు వ్యవహరిస్తున్నాయని గుర్తుచేశారు. జర్మనీ, నెదర్లాండ్స్, అమెరికా వంటి పలు అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంల వాడకాన్ని నిషేధించాయని చెప్పారు. విపక్ష ఇండియా కూటమి, ఎస్పీలకు పట్టం కడితే కేంద్రంలో ఏర్పాటయ్యే తమ ప్రభుత్వం ఈవీఎంల వాడకాన్ని నిలిపివేస్తుందని అఖిలేష్ హామీ ఇచ్చారు. ఇప్పటికే రెండు దశల పోలింగ్ ముగిసిందని విపక్ష కూటమికి దేశ ప్రజలంతా అండగా నిలిస్తే తాము ఈవీఎంల వాడకాన్ని నిషేధిస్తామని చెప్పారు.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



## 12 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యం- సీఎం



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ: మాటకు మాట.. విమర్శకు ప్రతివిమర్శ.. ఎత్తుకు పైఎత్తుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల రణరంగంలో దూసుకెళ్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో కనీసం 12 సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తు అభ్యర్థుల కోసం ప్రచారం చేయడమే కాకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతులవుతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. వాటికి ముఖ్యమంత్రి కూడా ధీటుగా సమాధానం ఇస్తున్నారన్న అభిప్రాయం సర్వత్రా కలుగుతోంది. ఆ పార్టీ నాయకులు విసిరే సవాళ్లను కూడా ముఖ్యమంత్రి స్వీకరిస్తుండడం గమనార్హం. ఉదాహరణకు, ఆగస్టు 15లోగా రుణ మాఫీ చేస్తామని ఇటీవల సీఎం చేసిన ప్రకటన క్రమంలో.. ఆలోగా రుణమాఫీ చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీష్ రావు సవాలు చేశారు. ఆ సవాలును స్వీకరించిన రేవంత్ రెడ్డి.. రాజీనామా పత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. చివరికి శుక్రవారం నాడు హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్ద తన రాజీనామా పత్రాన్ని ప్రదర్శించారు. మరోవైపు, బీజేపీపై కూడా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ దాడికి వెనుకాడడం లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలను సైతం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తామని సిద్దిపేటలో అమిత్ షా చేసిన ప్రకటనను సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా తిప్పికొట్టారు. బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించి.. ఆ పార్టీని ఇరుకున పెట్టారు. అంతేకాకుండా, బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని అభివర్ణించడమే కాకుండా ఈస్ట్ ఇండియా కంపెనీ తరహాలో దోచుకోడానికి బీజేపీ కీలక నేతలు వస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో గత పదేళ్ల బీజేపీ పాలనలో తప్పిదాలు, ప్రజావ్యతిరేక నిర్ణయాలు, తెలంగాణకు ఏమి చేయకపోవడాన్ని ఎత్తిచూపుతూ బీజేపీపై చార్జిషీటు కూడా విడుదల చేశారు.

## సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణకు ప్రాణ హాని.. ఎవరిపై కంప్లైంట్ చేశారంటే..



అమరావతి - వాస్తవ తెలంగాణ : తనకు ప్రాణహాని వుందని విశాఖ పోలీస్ కమిషనర్?కు ఫిర్యాదు చేసారు సీబిఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. విశాఖలో తనను అంతమొందించేందుకు కుట్ర జరుగుతోందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం విశాఖ నార్త్ నియోజవర్గం నుంచి జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా జేడీ చేసిన ఈ ఫిర్యాదుతో ఒక్కసారిగా అందరిలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. జేడీ లక్ష్మి నారాయణ సీబిఐ జాయింట్ డైరెక్టర్?గా పలు హై ప్రొఫైల్ కేసులను డీల్ చేసారు. సత్యం రామలింగరాజు కేసు నుంచి గాలి జనార్దన్ రెడ్డి అక్రమ మైనింగ్ వ్యవహారం, ముఖ్యమంత్రి పై సీబీఐ, ఈడీ కేసుల వరకు అనేక కేసులను డీల్ చేయడంతో లక్ష్మి నారాయణ తెలుగు రాష్ట్రాల్లో పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్?గా పేరు సంపాధించుకున్నారు. అనంతరం యూపీ కేడర్ ఐపిఎస్?కు రాజీనామా చేసిన లక్ష్మి నారాయణ 2019లో రాజకీయ ప్రవేశం చేసి జనసేన నుంచి విశాఖ లోక్ సభకు పోటీ చేసి 2 లక్షల 88 వేలు ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలబడ్డారు. అనంతరం జనసేనకు రాజీనామా చేసి తాజాగా జైభారత్ పార్టీ అధ్యక్షుడి హోదాలో విశాఖ నార్త్ నియోజకవర్గ అభ్యర్థిగా బరిలోకి దిగి ప్రచారం చేస్తున్నారు. గాలి జనార్ధన్ రెడ్డి అనుచరుల పనేనా?అయితే విశాఖ సీపీ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్?కి చేసిన ఫిర్యాదులో జేడీ లక్ష్మీ నారాయణ కొన్ని ఆధారాలను సమర్పించారు. గతంలో తాను డీల్ చేసిన కేసుకు సంబంధించి గాలి జనార్దన్ రెడ్డి అనుచరుల నుంచి తనకు ఈ థ్రెట్ ఉన్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. గాలి జనార్దన్ రెడ్డి అనుచరులు కొందరు విశాఖలో ఉన్నారని, వాళ్ళు తన కార్యకలాపాలపై దృష్టి సారించే తనను హత్య చేయడానికి సిద్ధం అయ్యారని, ఆ మేరకు రెక్కి కూడా నిర్వహించారని తనకు అనుమానం ఉన్నట్టు ఫిర్యాదు లో పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీస్ విచారణపై అందరిలో ఆసక్తి నెలకొంది.

## ఉమ్మడి పౌరస్మృతి అమలు మోదీ గ్యారెంటీ : అమిత్ షా



గున - వాస్తవ తెలంగాణ : ఉమ్మడి పౌర స్మృతి ప్రధాని మోదీ ఇచ్చిన గ్యారెంటీ అని, కేంద్రంలోని బీజేపీ సర్కారు దాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత చట్టాలను ప్రోత్సహిస్తోందని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని గున లోక్‌సభ స్థానంకు చెందిన అశోక్‌నగర్ జిల్లాలోని పిప్రాయి ఏరియాలో జరిగిన సభలో షా మాట్లాడారు. ఈ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా పోటీపడుతున్నారు. తన ప్రసంగంలో రాహుల్‌ను ఆయన టార్గెట్ చేశారు. ప్రజల్ని మభ్యపెట్టేందుకు రాహుల్ బాబా ఏదైనా చేస్తారని, కానీ వ్యక్తిగత చట్టాలను బీజేపీ ఆమోదించబోదన్నారు. ఇది తాను చేస్తున్న ప్రామిస్ అని, ఇది మోదీ గ్యారెంటీ అని కూడా అన్నారు. ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేసినట్లే దేశవ్యాప్తంగా యూసీసీని అమలు చేయనున్నట్లు షా తెలిపారు. దేశంలో నక్సలిజం, ఉగ్రవాదాన్ని మోదీ సర్కారు అణిచివేసిందన్నారు.

## భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నా బొత్స




అమరావతి - వాస్తవ తెలంగాణ : ఎప్పుడు గంభీరంగా కనిపించే మంత్రి బొత్స సడన్?గా చిన్నపిల్లాడిలా మారిపోయారు. భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు. అది కూడా నాలుగు గోడల మధ్య కాదు.. వేలాది మంది ప్రజలు చూస్తున్న సమయంలోనే తన కంటి నుంచి నీరు కార్చారు. ఆయన కళ్ల నుండి వచ్చిన కన్నీరును చూసిన కార్యకర్తలు సైతం తమ అభిమానాన్ని ఆపుకోలేక కంటతడిపెట్టుకున్నారు. అందుకు ఇటీవల ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన మేమంతా సిద్ధం సభ వేదికైంది. అదే ఇప్పుడు నెట్టింట వైరల్?గా మారింది. ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విజయనగరం జిల్లాలో చెల్లూరు వద్ద మేమంతా సిద్ధం బహిరంగ సభలో పాల్గొన్నారు. దానికి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. అయితే జగన్ బహిరంగ సభలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన తరువాత అభ్యర్థులను పరిచయం చేసే కార్యక్రమాన్ని

4

## తెలంగాణలో రాగల ఐదురోజులువడగాలులు



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : మే నాటికి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని, దీని ఫలితంగా ఉత్తర, మధ్య భారతదేశంలో తీవ్రమైన వేడిగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇప్పటికే గత కొన్ని రోజులుగా తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ మార్కును దాటింది. రాబోయే వారంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు దాదాపుగా 50డిగ్రీలకు చేరే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. హైదరాబాద్‌లో కూడా ఈ వారం మొత్తం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. అత్యధికంగా 42-43 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందన్నారు. అయితే ప్రస్తుతానికి హీట్ వేవ్ హెచ్చరిక నుండి తప్పించుకుంది. ఆదిలాబాద్, కొత్తగూడెం , హన్మకొండ, భూపాలపల్లి, గద్వాల్, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాలు, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ , నారాయణపేట వంటి తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వేడి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

## మోదీ సర్కార్‌లో బడా పారిశ్రామికవేత్తలే బాగుపడ్డారు



- రాహుల్ గాంధీ

కర్నాటక- వాస్తవ తెలంగాణ : ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఎన్నికల ప్రచార సభల్లో ఉద్వేగానికి లోనవుతున్నారని, ఆయన వేదికపైనే కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. గత పదేండ్లుగా ప్రధాని మోదీ పేదల సొమ్మును వారి నుంచి లాగేసుకుంటున్నారని ఆరోపించారు. కర్నాటకలోని బీజాపూర్‌లో శుక్రవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ దేశంలో 70 కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ధరల మంటను నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ బిలియనీర్లకు నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందచేస్తామని భరోసా కల్పించారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలన్నింటినీ అమలు చేసిందని అందుకే రాష్ట్ర ప్రజలు అధిక ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు. ప్రధాని మోదీ కేవలం కొద్దిమందిని బిలియనీర్లను చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది ప్రజలను లక్షాధికారులుగా తయారుచేస్తుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండో దశలో భాగంగా ఇవాళ కర్నాటకలోని 14 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్న జేడీఎస్ మూడు స్థానాల్లో పోటీ చేస్తోంది. మాండ్యా, హసన్, కోలార్ స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు బరిలో నిలిచారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ లో చేరిన ఎలిగేటి మోహన్ రెడ్డి





ఉప్పల్, ఏప్రిల్ 26 (వాస్తవ తెలంగాణ ):రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎలిగేటి మోహన్ రెడ్డికి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అభ్యర్థిన మేరకు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మోహన్ రెడ్డి వెల్లడించారు. ఎలిగేటి మోహన్ రెడ్డి అశోక్ లేలాండ్ సీనియర్ మేనేజర్ గా, హిందూజా ఫౌండ్రీస్ లిమిటెడ్ ప్రధాన కార్యదర్శిగా, ఫెడరేషన్ ఆఫ్ నార్త్ ఉప్పల్ కాలనీస్ జాయింట్ సెక్రెటరీగా పనిచేశారు. ఈ సందర్భంగా ఎలిగేటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లోకేందర్ రెడ్డి , బండారి వెంకట్ రెడ్డి, రమాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరిలో రాగిడి గెలుపు ఖాయం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్





నాచారం, ఏప్రిల్ 26( వాస్తవ తెలంగాణ ): నాచారం డివిజన్ లో గడపగడపకు కార్యక్రమంలో శుక్రవారం రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ లలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఏ ఇంటికి వెళ్లిన కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రతి ఒక్కరు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిడుతున్నారని కార్పొరేటర్ తెలియజేశారు. ఎట్లాగైనా గెలవాలని ఆలోచనతో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజల్ని మోసపుచ్చారని కార్పొరేటర్ తెలియజేశారు. హైదరాబాద్ నగరం మరియు ముఖ్యంగా నాచారం డివిజన్ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 100 కోట్ల రూపాయలతో చాలావరకు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల బాధలు అర్థం చేసుకునే నాధుడే లేకుండా పోయారన్నారు. ఎన్నికల ముందు పటేల్ గుడ్డ చెరువులో గుర్రపు డెక్క పూర్తిగా తొలగించడం జరిగిందని ఎన్నికల వల్లనే కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత దోమల నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న హెచ్ఎంటి నగర్ చెరువులో ఉన్న గుర్రపు డెక్క తొలగించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు మల్కాజ్గిరి అభివృద్ధికి మలుపు : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





–బిఆర్ఎస్ గెలుపు ఖాయం అంటున్న చిల్కానగర్ డివిజన్ ప్రజలు

చిలుకానగర్, ఏప్రిల్ 26( వాస్తవ తెలంగాణ ):చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ, బ్యాంకు కాలనీ, ఇంద్రానగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ ప్రాంతాలలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ , కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసగించిందని. అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడుతున్నారు ఆని ఆరు గ్యారంటీలో ఏ యొక్క పథకం తమ ఇంటికి చేరలేదని అంటున్నారని అన్నారు. ఈ పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని . ప్రతి ఒక్కరూ బాపు కేసీఆర్ ని గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్రెడ్డికే ఓటు వేయండి: ఇంఛార్జి మందముల పరమేశ్వర్రెడ్డి







రామంతపూర్, ఏప్రిల్ 26( వాస్తవ తెలంగాణ ): మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రామంతాపూర్ డివిజన్ శారదా నగర్ లో సునీత మహేందర్రెడ్డి గెలుపు కోసం రామంతాపూర్ డివిజన కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్రెడ్డి గారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి తౌఫిక్ ,సుర్వి మురళి గౌడ్ ,డివిజన్ అధ్యక్షులు రఫీక్ , డివిజన్ ఇంచార్జి వెంకటేశ్వర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,సందీప్ ,సతీష్ గౌడ్ ,గరిక సుధాకర్ ,బాబు రావు , సతి అన్న, రుద్రాల నర్సిమా,ముత్యాల జంగయ్య ,జంగయ్య , శంకర్,స్వామి,పబ్బ గణేష్, భాస్కర్ ,సంధ్య రాణి ,గాయత్రీ ,శోభ అంభిక, మాధవి మధు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మా రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించుకుందాం

## -మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు







రామంతపూర్, ఏప్రిల్ 26( వాస్తవ తెలంగాణ ):రామంతపూర్ డివిజన్ శుక్రవారం ఉదయం గాంధీనగర్,శ్రీరామా కాలనీ లో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు అద్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియొజకవర్గ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ ,డివిజన్ ప్రెసిడెంట్,బిఆర్ఎస్ సినియర్ నాయకులు రేపాక కుమారస్వామి,మధుసూదన్ రెడ్డి ,జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి , సురం శంకర్, బొసాని పవన్, జహంగీర్, డాన్ శ్రీను, శంకర్ అన్న ,మద్దూరి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,ధనుంజయ్ గౌడ్,సాగర్,రవి ,చేగురి శ్రీను ,టోనీ ,అపీల్ శ్రీనివాస్,గోపి చారీ ,వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి , సంధ్య ,జానకి,స్వప్నా ,రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల ,భాగ్య ,సబితా,ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలొ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం: పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, ఏప్రిల్ 26 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ సంబంధించిన ఎం .జగదీశ్వర్ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ నాయకుడు మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా 85000రూపాయలు మంజూరు చేయించి, శుక్రవారం ఎల్ వో సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆలస్యం చేయకుండా చెక్కులను అందజేస్తూ ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందేందుకు తన వద్దకు వచ్చే వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## మీర్ పేట్ డివిజన్ లో కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రచారం




కాప్రా, ఏప్రిల్ 26 ( వాస్తవ తెలంగాణ ): లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని కైలాసగిరి కాలనీ చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి గార్లు పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు దూదపడతాయని పేర్కొన్నారు. తాము చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి

-ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, ఏప్రిల్ 26 (వాస్తవ తెలంగాణ ): మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రామంతాపూర్ లక్ష్మీనారాయణ కాలనీ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి గారి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ,మరియు ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ గెలుపు దాదాపు ఖాయం అయిపోయింది:కార్పొరేటర్ చేతన, అధ్యక్షులు హరీష్




హబ్సిగూడ, ఏప్రిల్ 26 ( వాస్తవ తెలంగాణ ):మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు తధ్యమని హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన లు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం హబ్సిగూడ డివిజన్ లోని గణేష్ నగర్ లో అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ల అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈటల రాజేందర్ కరోనా సమయంలో ప్రజలకు అండగా ఉన్న మహా నేత అని సమస్యల పరిష్కారంలో ముందు ఉంటాడని పేర్కొన్నారు. తాము చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందని మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడానికి ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మాసాయిపేటలో టిడిపి నుండి వైసీపీలో చేరిక మన్నెం హరికృష్ణ జయ కృష్ణ ఆధ్వర్యంలో



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి నియోజకవర్గం కొండాయపాలెం పంచాయతీలో మాసాయిపేట గ్రామం లో మన్నెం బ్రదర్స్ హరి కృష్ణ, జయకృష్ణ ఆద్వర్యం లో వైస్సార్సీపీ పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రియతమా నాయకుడు మేకపాటి రాజగోపాల్ రెడ్డి , యువనాయకులు అభినవ్ రెడ్డి ఎంపీపీ వినయ్ రెడ్డి , ఉదయగిరి మండల వైస్సార్సీపీ కన్వినర్ సీఎం ఓబుల్రెడ్డి మరియు మాజీ %ఓజ్ష% శ్రీనివాసులు రెడ్డి జడ్పీటీసీ మోడీ రామాంజనేయులు ఇతర నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రెడ్డి ఆద్వర్యం లో ముప్పై కుటుంబాలకు పైగా ఇతర పార్టీల నుండి వైస్సార్సీపీ పార్టీలో చేరడం జరిగింది.

# అపసముద్రంలో తెలుగుదేశం నాయకులు ఇంటింటి ప్రచారం

## ప్రచారంలో దూసుకుపోతున్నతెలుగుదేశం నాయకులు



ఉదయగిరి ఏప్రిల్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలోని మసీదు పల్లి నడింపల్లి తదితర గ్రామాలలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రజల నుంచి అపూర్వస్పందన లభించింది మసీదు పల్లిలో యాదవులు చంచల బాబు యాదవ్ కు గొర్రె పిల్లను బహుకరించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీనతల వారికి తెలిసిన పార్టీ అండగా ఉంటుందని కాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తేనే పేద వర్గాలకు అన్ని రంగాలలో మేలు జరుగుతుందని తెలియజేశారు కావున తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని ఉదయగిరి టిడిపి అభ్యర్థిగా కాకర్ల సురేష్ గారిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న యాదవ్ మాజీ ఎంపీటీసీ రమణయ్య యాదవ్ మహిళా నాయకురాలు కాకర్ల రుక్మిణి కృష్ణారెడ్డి లక్ష్మయ్య భాస్కర్ రెడ్డి కాకు వెంకటేశ్వర్లు రమణారెడ్డి మాలకొండయ్య బాలకృష్ణ యాదవ్ మాభాష కాంతారావు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## నాడు నేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అభినందించిన మండల విద్యాశాఖ అధికారి :



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు జిల్లా ఉన్నత పాఠశాల కృష్ణంపల్లి నందు జరుగుతున్న నాడు నేడు పనులైన పాఠశాల సముదాయ మొదటి అంతస్తు నందు జరుగుతున్న సెంట్రింగ్ పనులను, నూతనంగా మంజూరైన టాయిలెట్స్ ను, నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్, హ్యాండ్ వాష్ పాయింట్స్, పాఠశాల ప్రవేశముఖద్వారము, వాటర్ సప్లై పైప్ లైనింగ్ తదితర పనులను పరిశీలిస్తూ కృష్ణం పల్లి ఉన్నత పాఠశాల నందు పనులు నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతగా ప్రధానోపాధ్యాయులు కె శివరామిరెడ్డి పనుల నాణ్యతలో రాజీ లేకుండా దగ్గరుండి ప్రతి పనిని చేయిస్తున్న ప్రధానోపాధ్యాయుని అభినందించారు. ముఖ్యంగా కిచెన్ షెడ్ నిర్మాణము మరియు పాఠశాల ముఖ ద్వారము చాలా అందంగా నిర్మించారని శివరాం రెడ్డి, రమేష్ (%ూా%)గారిని మరీ మరీ అభినందించారు. పనులు చివరి దశలో ఉండి నిధులు కొరతగా ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తన దృష్టికి తీసుకొని వచ్చిన యే డల వేరే పాఠశాలలో మిగిలి ఉన్న నిధులను వీలైనంత త్వరగా మంజూరు చేయిస్తానని తెలియజేశారు.

## విజయం మాదే సత్యవేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూక తోటి రాజేష్:




సూళ్లూరుపేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : సత్యవేడు నియోజకవర్గం లోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి విజయకేతన సభ నిర్వహిస్తానని సత్యవేడు వైఎస్ఆర్సిపి అభ్యర్థి నూక తోటి రాజేష్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం. సత్తి వేడు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఎన్నికల నామినేషన్ స్క్రూట్ ని కార్యక్రమం నిర్వహించారు. తాడిపత్రి నియోజకవర్గం పరిశీలకుడు భాను ప్రకాష్ గారితో కలిసి నూక తోటి రాజేష్ పాల్గొన్నారు. స్క్రూట్ ని కార్యక్రమం ముగిసిన తర్వాత ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జగనన్న పెట్టిన సంక్షేమ పథకాలతో పేదల హృదయాలలో ఒక స్థానం సంపాదించుకున్నారు. రాబోయే ఎన్నికలలో 175 సీట్లు ఖాయం అన్నారు. పొత్తులు కుల సమీకరణాలపై ఆధారపడి. ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని. విమర్శించారు. ప్రజలకు ప్రతిపక్షాలు ఏం మాట్లాడుతున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలుసునని ఎవరు విశ్వాసనీయతులు ప్రజలు అర్థం చేసుకుంటారని ఆయన తెలిపారు. జగనన్న పాలనలో నిజాయితీ నిబద్ధతతో సాగిందని చంద్రబాబు పాలనలో. మోసము వంచన జరిగిందని రాజేష్ గుర్తు చేశారు. ఈరోజు ఒకరు ప్రజల పక్షాన నిలబడితే మరొకరు పెత్తందారి పక్షాన నిలిచారన్నారు. జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ప్రతి హామీని నెరవేర్చాను అన్నారు. పథకాలను పార్టీలకు అతీతంగా వాలంటీర్లను సచివాలయాలను పెట్టి ప్రజల మధ్యకు ప్రభుత్వ పాలన తీసుకెళ్లారన్నారు. 13వ తారీకు జరగనున్న ఎన్నికలలో తిరుపతి పార్లమెంటు వైసీపీ అభ్యర్థి. మద్దెల గురుమూర్తికి. సత్తివేడు వైసీపీ అభ్యర్థి నూక తోటి రాజేష్ వీరిద్దరికీ ఫ్యాన్ గుర్తుకి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు అభిమానులు. పాల్గొన్నారు.

## ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తొలి నామినేషన్ స్వీకరణ..!ఇక మిగిలింది విజయమే..!



ఉదయగిరి ఏప్రిల్ 26 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ అట్టహాసంగా దాఖలు చేసిన నామినేషన్ ను ఆర్వో రాజా రమేష్ స్వీకరించినట్లు ఆయన తెలిపారు. మొత్తం కాకర్ల సురేష్ నాలుగు నామినేషన్ సెట్స్ దాఖలు చేయగా మూటిని తిరస్కరించి, మొట్టమొదట వేసిన నామినేషన్ స్వీకరించారు. కాకర్ల ట్రస్టును ఏర్పాటు చేసి విజయ పదంలో నడిపించి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు వద్ద మార్కులు కొట్టేసి, యువ నాయకుడు లోకేష్ బాబు ఆశీస్సులతో తెలుగుదేశం టికెట్ తెచ్చుకున్న కాకర్ల, తొలి నామినేషన్ ఆమోదించబడింది, అన్నిట ముందున్న కాకర్లసురేష్ విజయానికి 42 రోజుల దూరంలో ఉన్నారు. అన్నిటా విజేయుడుగా నిలిచిన కాకర్ల విజయాన్ని ఎవరు ఆపలేరు అన్నారు

# భావోద్వేగానికి లోనై

ప్రారంభించారు. అందులో భాగంగా చీపురుపల్లి నుండి బొత్స సత్యనారాయణ అని జగన్ బొత్స పేరు ఉచ్చరించగానే వేలాది మంది కార్యకర్తలు ఒక్కసారిగా తమ కరతాళ ధ్వనులతో, హర్షాతిరేకాలు తెలియజేస్తూ ఒక్కసారిగా సభా ప్రాంగణం అంతా దద్దరిల్లింది. అలా అభిమానుల నుండి వచ్చిన ఆ శబ్దాలు విన్న బొత్స తన పట్ల వేలాది మంది కార్యకర్తలు చూపించిన అభిమానాన్ని తట్టుకోలేని బొత్స ఒక్కసారిగా కన్నీరు పెట్టుకున్నారు.ఇంతలో జగన్ బొత్స గురించి చెప్తూ బొత్స సత్యనారాయణ నాకు తండ్రి సమానులు అని అనడంతో మరింత భావోద్వేగానికి లోనయ్యారు. బొత్స తన కళ్ల నుండి వచ్చిన కన్నీరు ఆపుకోలేకపోయారు. దీంతో సభలో ఉన్న వారితో పాటు లక్షలాదిగా టీవీలు, సోషల్ మీడియా ద్వారా వీక్షిస్తున్న ప్రేక్షకులు ఆశ్చర్యాన్ని గురయ్యారు. ఎన్ని సంక్షోభాలు వచ్చినా తన మొండివైఖరి, వాగ్ధాటితో అవలీలగా ఎదుర్కొన్న బొత్స ఎందుకు కన్నీరు పెట్టుకున్నారు అని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. డిసిసిబి బ్యాంక్ చైర్మన్?గా, ఎంపిగా, ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ పలు కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరించిన స్ట్రాంగ్ పర్సనాలిటీ బొత్స కళ్ల వెంట కన్నీరు ఎందుకు వచ్చింది అని మరికొందరు అడుగుతున్నారు. అయితే బొత్స తన రాజకీయ జీవితంలో ఏ ఒక్క పదవి అంత సులువుగా రాలేదనే చెప్పాలి. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ తన రాజకీయ చాణక్యంతో సాధించుకున్న పదవులే ఎక్కువ. ఈ క్రమంలోనే వోక్స్ వ్యాగన్?తో పాటు అనేక ఆరోపణలు, అనేక దర్యాప్తులు ఎదుర్కొన్నారు. అలాంటి ఎన్ని సమస్యలు ఎదురైనా ఏ రోజు చలించకుండా గుండెల నిండా ధైర్యంతో ముందుకు సాగారు. బొత్స ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో కూడా కీలక నేతగా వ్యవహరిస్తూ రాజకీయ ప్రత్యర్థులను తన వాగ్ధాటితో, రాజకీయ చతురతతో ముచ్చెమటలు పట్టించే బొత్స, ఎప్పుడు గంభీరంగా వ్యవహరించే నాయకుడు ఇలా భావోద్వేగానికి లోనవ్వడం ఏంటి? ఎందుకు కన్నీరు పెట్టుకున్నారు? బొత్స పట్ల అభిమానులు చూపిన అభిమానం తట్టుకోలేకే ఎమోషన్ అయ్యారా? లేక వేరే ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. అయితే తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇంతటి ప్రజాదరణ చూసి తట్టుకోలేక మాత్రమే భావోద్వేగానికి లోనయ్యారని అంటున్నారు ఆయన అభిమానులు.

## ఉదయగిరి పట్టణం లో తేదేపా కి బిగ్ షాక్...



50 కుటుంబాలు ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వై సీ పి లో చేరిక...లి

ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరి పట్టణం లో తేదేపా రోజు రోజుకి కనుమరుగు అవుతుంది.. నేడు మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి లో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ నేతృత్వం లో పలువురు తేదేపా నాయకులు వై సీ పి లో చేరారు.. వీరందరికి ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిమ్చారు.. అదేవిదంగా ఉదయగిరి పట్టణం సినిమా హాలు వీధి లో టింకర బాబు నేతృత్వం లో స్తానిక తేదేపా వార్డు మెంబర్ ఆలీ ఆయన అనుచరులు 50 కుటుంబాలు ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు.. వీరందరికి అభినవ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిమ్చారు.. రానున్న తగిన ప్రాధన్యత కల్పిస్తామని తెలిపారు..

## వైసీపీకి మద్దతు తెలిపిన ఉదయగిరి డ్రైవర్లు



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి పట్నానికి చెందిన పులి రకాల వాహనాల డ్రైవర్లు వైసీపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి కుమారుడు మేకపాటిఅభినవ్ రెడ్డికి మద్దతు తెలిపారు త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తమ వంతు సహకారం వైసీపీకి అందిస్తామని చెప్పారు మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు

## ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చేజర్ల సుబ్బారెడ్డి : వైసిపి అభ్యర్థులను గెలిపించండి : చేజర్ల సుబ్బారెడ్డి :



ఉదయగిరి ఏప్రిల్ 26 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి అభివృద్ధికి సహకరిస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటిరాజగోపాల్ రెడ్డి ని అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని గెలిపించుకోవాలని ఉదయగిరి మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు చేజర్ల సుబ్బారెడ్డి కోరారు. శుక్రవారం అప్పసముద్రం పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అంతో ఇంతో అభివృద్ధి చెందిందంటే అది మేకపాటి వారి పుణ్యమే అన్నారు. మే 13న జరుగు ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వైసిపి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కల్లూరు రాజారెడ్డి, ఉప్పుటూరు హరి, చేజర్ల సుధాకర్ రెడ్డి, వాకా తిరుపాల్ రెడ్డి,లక్ష్మీరెడ్డి, పెంచల్ రెడ్డి, తిరుపతయ్య,చేజర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఎన్నికల బరిలో 16 మంది అభ్యర్థులు




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ పరిశీలన పూర్తయినట్లు ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ వెల్లడించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 41 నామినేషన్ల సెట్లకు గాను 29 ఆమోదం పొందగా 12 తిరస్కరించబడ్డాయని టిడిపి వైసిపి బిఎస్పీ కాంగ్రెస్ ఇలా గుర్తింపు పొందిన పార్టీలతో పాటు పిరమిడ్ రాడికల్ పార్టీలతో పాటు 16 మంది బరిలో ఉన్నారని ఎన్నికల అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ వివరించారు

## ఉదయగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం లో రికార్డుల పరిశీలన

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లా ఆడిట్ అధికారి ఎస్ వి రమేష్ రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రిజిస్ట్రేషన్ ప్రక్రియ తగ్గు ముఖం పట్టిందన్నారు ఎన్నికల కోడ్ లో రూ 50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని నిబంధనలు ఉండటంతో రిజిస్ట్రేషన్ కు ప్రజలు ముందుకు రావడం లేదన్నారు



## ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధం :మేకపాటి విక్రమ్ రెడ్డి

### నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తా :మేకపాటి విక్రం రెడ్డి



ఏ ఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) ప్రతిపక్ష పార్టీ ఇప్పటికే ఎన్నో మెనిఫెస్టోలు ప్రకటించినా పట్టించుకోని జనం జగనన్న మెనిఫెస్టో కోసం అతృతగా ఎదురుచూస్తున్నారని, జగనన్న మెనిఫెస్టోలో పెట్టారంటే తప్పక చేస్తారనే నమ్మకం ప్రజల్లో అంత బలంగా ఉందని, ఆయన సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మెనిఫెస్టో సిద్ధం చేసి ప్రజలకు తెలియచేస్తున్నామని చెప్పిన ప్రతి హామిని నెరవేరుస్తామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఏఎస్ పేట మండలంలోని కొండమీదకొండూరు, తెల్లపాడు, అనుమసముద్రం, వేల్పులగుంట, కావలియడవల్లి గ్రామాల్లో మేకపాటి విక్రమ్ రెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలతో సత్కరించి ఆహ్వానించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆనంతరం ప్రచారరథంపై నుండి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో పలువురు నాయకులు ప్రలోభాలకు గురై ఇతర పార్టీలోకి వెళ్లిపోయారని, దీంతో నిజమైన వైఎస్సార్సీపీ నాయకులు పార్టీలో ఉన్నారని తెలిపారు రానున్న రోజుల్లో తనను నమ్ముకుని ఉన్న ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు అండగా నిలుస్తానని, వారి అభ్యున్నతి కోసం శ్రమిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఐఏబి సమావేశంలో ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగం కోసం చుక్క నీరు కూడా అడగని ఆనం రామనారాయణరెడ్డి ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్నారని, అదే సమావేశంలో ఉన్న నేను ఆత్మకూరు నియోజకవర్గానికి ఆరు టీయంసీల నీటిని కేటాయించాలని కోరడం జరిగిందని తెలిపారు అనంతరం ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గానికి నీటిని కేటాయించమని కోరడంతో ఆయన నీటి విడుదలకు సహకరించడంతో ఆత్మకూరు నియోజకవర్గంలో 30 శాతానికి పైగా రైతులు సాగునీరు అంది సుభిక్షంగా పంటలు పండించుకున్నారని తెలిపారు 2014లో ప్రజలు ఆయనకు సరైన గుణపాఠం చెప్పారని, అప్పట్లో ఆయనకు ఇచ్చిన ఓట్ల కంటే కొంచెం తక్కువ ఓట్లు వేయాలని తెలిపారు నెల్లూరు పార్లమెంట్ కు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటి చేస్తున్న విపీఆర్ ఓ ప్యాకేజీ స్టార్ గా మారిపోయారని, ఇతర పార్టీల్లోని నాయకులను ప్రలోభాలు పెట్టి ప్యాకేజీలు ఇచ్చి తమ పార్టీలో చేర్చుకుంటున్నారని, ఆయన గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే ప్రజలు వైఎస్సార్సీపీ వెంటే ఉన్నారని తెలిపారు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న సంక్షేమానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష ఎంపీపీ పద్మజా రెడ్డి మండల వైసిపి నాయకులు అంబవరపు కోటిరెడ్డి సూర శ్రీనివాసులురెడ్డి కాటూరు జనార్దన్ రెడ్డి కల్లూరు ప్రభాకర్ రెడ్డి షేక్ షేరాజ్ అలీ కె హజరతమ్మ తిప్పి రెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి ప్రతాప్ రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి ఎన్ శ్రీనివాసులు నాయుడు జకీర్ అనేక గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఉదయగిరిలో మందుబాబుల ఆగడాలు



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి లోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు బార్ అండ్ రెస్టారెంట్లను తలపిస్తున్నాయి తాసిల్దార్ ఎంపీడీవో హౌసింగ్ వ్యవసాయ ఆర్ వి కె శ్రీ శక్తి భవనం ట్రెజరీ విద్యాశాఖ ఆఫీస్ ప్రాంగణాలు సాయంత్రం 6 గంటల తర్వాత మందుబాబులకు అందంగా మారుతున్నాయి ఆ సమయంలో కార్యాలయాలు మూసి ఉండటంతో మందుబాబుల తాగి పడేసిన బాటిళ్లను ఇక్కడే పడేస్తున్నారు

# వైఎస్సార్సీపీలోకి టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ సంధాని భాష - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేకపాటి







ఏఎస్పేట( వాస్తవ తెలంగాణ ప్రతిదీ హరికృష్ణ) ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్సీపీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. ఏఎస్ పేట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఏ ఎస్ పేట మాజీ సర్పంచ్ షేక్ సంధాని, 300 మంది తన అనుచరులతో కలసి శుక్రవారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే మేకపాటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సంధాని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని, అలాంటి సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు మన వంతుగా ఆయనతోడుగా నిలిచేందుకు పార్టీలో చేరుతున్నామని అన్నారు. 25 సంవత్సరాల పాటు టీడీపీలో కొనసాగామని, ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపే సత్తా మేకపాటి విక్రమ్ రెడ్డికి ఉందని, ఆ నమ్మకంతోనే ఆయన వెంట నడిచేందుకు సిద్ధమైనట్లు తెలిపారు .ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ ప్రభుత్వానిక ప్రతి ఒక్కరూ ఆకర్షితులవుతున్నారని, ఇతర పార్టీల నుంచి సీనియర్ నాయకులు సైతం వైఎస్సార్సీపీలో చేరుతున్నారని, వారందరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పార్టీలోకి వారికి సముచిత స్థానం కల్పిస్తామని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వారిని కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్ పేట జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ సుబ్బారెడ్డి జేసీ మండల కన్వీనర్ పులిబి రమేష్ రెడ్డి ఎంపీపీ పద్మజా రెడ్డి మండల్ కోఆప్షన్ సభ్యులు సంబాని భాష జనార్ధన్ రెడ్డి కోటిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఇంకా మండలంలోని అనేక గ్రామాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జగనన్న మెనిఫెస్టో కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారు : ఎమ్మెల్యే మేకపాటి.



## నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తా ఏఎస్ పేట మండలంలో ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ప్రతిపక్ష పార్టీ ఇప్పటికే ఎన్నో మెనిఫెస్టోలో ప్రకటించినా పట్టించుకోని జనం జగనన్న మెనిఫెస్టో కోసం అతృతగా ఎదురుచూస్తున్నారని, జగనన్న మెనిఫెస్టోలో పెట్టారంటే తప్పక చేస్తారనే నమ్మకం ప్రజల్లో అంత బలంగా ఉందని, ఆయన సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మెనిఫెస్టో సిద్ధం చేసి ప్రజలకు తెలియచేస్తున్నామని చెప్పిన ప్రతి హామిని నెరవేరుస్తామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏఎస్ పేట మండలం కొండమీదకొండూరు, తెల్లపాడు, అనుమసముద్రం, వేల్పులగుంట, కావలియడవల్లి గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మన స్వాగతం పలికారు. భారీ గజమాలలతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆనంతరం ప్రచారరథంపై నుండి ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో పలువురు నాయకులు ప్రలోభాలకు గురై ఇతర పార్టీలోకి వెళ్లిపోయారని, దీంతో నిజమైన వైఎస్సార్సీపీ నాయకులు పార్టీలో ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో నన్ను నమ్ముకుని ఉన్న ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు అండగా నిలుస్తానని, వారి అభ్యున్నతి కోసం క్రమిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఐఏబి సమావేశంలో ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగం కోసం చుక్క నీరు కూడా అడగని ఆనం రామనారాయణరెడ్డి ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్నారని, అదే సమావేశంలో ఉన్న నేను ఆత్మకూరు నియోజకవర్గానికి ఆరు టీయంసీల నీటిని కేటాయించాలని కోరడం జరిగిందని అన్నారు.
అనంతరం ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గానికి నీటిని కేటాయించమని కోరడంతో ఆయన నీటి విడుదలకు సహకరించడంతో ఆత్మకూరు నియోజకవర్గంలో 30 శాతానికి పైగా రైతులు సాగునీరు అంది సుభిక్షంగా పంటలు పండించుకున్నారని అన్నారు. 2014లో ప్రజలు ఆయనకు సరైన చెప్పారని, అప్పట్లో ఆయనకు ఇచ్చిన ఓట్ల కంటే కొంచెం తక్కువ ఓట్లు వేయాలన్నారు. నెల్లూరు పార్లమెంట్ కు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటి చేస్తున్న వీపీఆర్ ఓ ప్యాకేజీ స్టార్ గా మారిపోయారని, ఇతర పార్టీల్లోని నాయకులను ప్రలోభాలు పెట్టి ప్యాకేజీలు ఇచ్చి తమ పార్టీలో చేర్చుకుంటున్నారని, ఆయన గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే ప్రజలు వైఎస్సార్సీపీ వెంటే ఉన్నారని అన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న సంక్షేమానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఓటమి భయంతోనే ఆదాల పై దుష్ప్రచారంవైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పి ప్రభాకర్




నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పై ఓటమి భయంతోనే దుష్ప్రచారం చేస్తున్నారని జిల్లా వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి తెలిపారు.. నగరంలోని మాగంట లేఔట్ లో గల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులంటూ రూరల్ ఎమ్మెల్యే కొట్టను శ్రీధర్ రెడ్డి తమ్ముడు గిరిధర్ రెడ్డి నాటకాలు ఆడుతున్నారన్నారు..తొమ్మిది నెలల్లో 150 కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి చేసిన ఘనత ఆదాల ది అని అన్నారు..భూకబ్జాలు దంధాలు అవినీతి పనులు కోటంరెడ్డి నైజమన్నారు. జరగబోవు ఎన్నికల్లో రూరల్ ప్రజలు కోటంరెడ్డిని ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు.కార్యక్రమంలో విష్ణు వర్ధన్ రెడ్డి,తాళ్ళ మధు తదితరులు అన్నారు.

# టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మి ను అభినందించిన చేజర్ల నాయకులు



చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) నెల్లూరు జిల్లాఆత్మకూరు మాజీశాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్ష పదవి లభించిన సందర్భంగా వారిని కలిసి అభినందన శుభాకాంక్షలు తెలియపరచిన చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ నేతలు.. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మి లక్ష్మణ నాయుడు కి శాలవా కప్పి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండలం సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి చేజర్ల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సిరాజుద్దీన్, , భారతీయ మహాసేన అధ్యక్షులు జువ్విగుంట బాబు,చుండి.కృష్ణారెడ్డి బీసీ సంఘ నాయకులు రాంపాటీ ప్రసాద్, మస్తాన్ షరీఫ్ లు కలిసి అభినందించారు.. తనను అభినందించిన వీరికి కొమ్మి లక్ష్మయ్య నాయుడు ధన్యవాదాలు తెలియపరిచారు..

# ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజాగళం సభను విజయవంతం చేయండి..




ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నేడు 27వ తేదీ, శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఆత్మకూరులోని గురుకుల పాఠశాల హెలిప్యాడ్ నుంచి నెల్లూరుపాలెం వరకు రోడ్ షో, అనంతరం నెల్లూరుపాలెం సెంటర్లోని తిరుపతి నాయుడు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ప్రజాగళం బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీ వేమీరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం.రామనారాయణ రెడ్డి మరియు తెలుగుదేశం, బీజేపీ, జనసేన పెద్దలు పాల్గుంటారు.కావున ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగళం సభను విజయవంతం చేయాలని ఆత్మకూరు టిడిపి కార్యాలయం ఒక ప్రకటన లో తెలియజేసారు.

# నీర్నెములలో సిపిఎం ఇంటింటి ప్రచారం



రామన్నపేట–వాస్తవ తెలంగాణ న్యూస్ : భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెల్లలపెంటయ్య రామన్నపేట వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ లు మాట్లాడుతూ నిజాయితీతో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి ఎండి జహంగీర్ అని ప్రస్తుతం పార్లమెంటు భువనగిరి స్థానానికి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర పార్టీల అభ్యర్థులు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప ప్రజాసేవ చేయరని అదే సిపిఎం అభ్యర్థికి ఓటేస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై మరింత ఉద్యమం చేస్తాడని అలాంటి అభ్యర్థికి ఓటు వేసి పార్లమెంటుకు పంపాలనిప్రజలనుకోరారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు ఓట్లను కొనుగోలు చేసి ఎన్నికల్లో విజయం సాధించాలని చూస్తున్నారని అలాంటి అవకాశవాద పార్టీల అభ్యర్థులను ఓడించి సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధి హామీ,వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి జహంగీర్ కు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, తాజా మాజీ వార్డు సభ్యులు నాగటి మహేష్ సిపిఎం నాయకులు నేమనంది లింగయ్య, బోయిని మల్లేష్,ఏబూషి రవి, బల్లెం సత్తయ్య, మానుపాటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలలను ఉపయోగించే రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకోవాలి



రామన్నపేట–వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మైనర్ బాలలను ఉపయోగించే రాజకీయ పార్టీలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. భువనగిరిలో శుక్రవారం ఆయన మాట్లాడారు. భువనగిరిలో గురువారం సాయంత్రం మాజీ సీఎం కేసిఆర్ ఎన్నికల ప్రచారంలో మైనర్ బాలలను ఉపయోగించి ప్రచారం చేయడం చట్ట వ్యతిరేకమని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకురాలు మాధవి రెడ్డి



వాస్తవ తెలంగాణ కూసుమంచి :చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి శ్రీ లక్ష్మి మరియు చిరంజీవి గణేష్ ల వివాహమహోత్సవ కార్యక్రమానికి హాజరు అయిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవి రెడ్డి ఏప్రిల్ 25 2024 న పాలేరు గ్రామానికి చెందిన మద్దికుంట్ల శ్రీను మరియు పద్మ దంపతుల ధ్వితీయ పుత్రిక చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి శ్రీలక్ష్మి వివాహం చిరంజీవి గణేష్ తో జరిగినది, ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరు అయ్యి వధువరులను ఆశీర్వాదించారు

# వద్దు బాబోయ్ కొత్త రైల్వే లైను



కూసుమంచి సూదినం: రోజు ఎర్రగడ్డ. కొక్కిరేణి. గోపాలపురం. చేగమ్మ. ముత్యాల గూడెం గ్రామంలో కొత్తగా వేసే రైల్వే లైన్ మాకు వదు బాబాయ్ వద్దు అంటూ ఈరోజు రైతులు ఐక్యంగా నిరసనా తెలియ చేయడం జరిగింది. దీని వలన విలువైన, సారవంతమైన. సంవత్సరానికి మూడు పంటలు పండే భూములు కోల్పోయే ప్రమాదము వుందిని తీవ్రమైన ప్రమాదం ఉందని అందువల రైల్వే లైన్ కు వ్యతిరేకంగా పోరాడాలని రైతులు ధర్నా చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో చింతలపూడి శ్రీనివాసరావు, బెల్లం రామారావు ,చింతలపూడి రామారావు, బెల్లం జెగన్, గద్దల వెంకటేశ్వర్లు, ఇంటూరి వెంకటేశ్వర్లు . బెల్లం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ విత్ డ్రా చేసుకున్న రాయల నాగేశ్వరరావు

ఖమ్మం వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాను సారం తన నామినేషన్ ను రాయల నాగేశ్వరరావు విత్ డ్రా చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీగారిని ప్రధానిని చేయడం తమ లక్ష్యం అన్నారు. మతతత్వ పార్టీ అయిన బీజేపీ ని ఓడించాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం ఖమ్మం అభ్యర్థిగా ప్రకటించిన రామసహాయం రఘురామ్ రెడ్డి గారి విజయానికి కృషి చేయాలని రాయల పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఐక్యం గా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి ని ఎంపీ గా గెలిపించి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు.



# మే డే ను జయప్రదం చేయండి.



సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 26 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కృష్ణా టాకీస్ ఏరియాలోని సీతారామపురంలో నిర్వహించిన సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. 1886 లో అమెరికాలోని చికాగో నగరంలో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యాజమాన్యం, పోలీసులు జరిపినదాడిలో తమ రక్తాన్ని చిందించిపోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారనిఅన్నారు. అప్పటినుండి నేటి వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే ఒకటవ తేదీన మే డే ఉత్సవాలను జరుపుకుంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి సంగం పెట్టుకునే హక్కును కాల రాస్తుందని అన్నారు. విపరీతంగా ధరలు పెంచి పేదలపై అనేక బారాలు మోపిందని విమర్శించారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల మనుగడకి నష్టం కలిగించే చర్యలకు బిజెపి ప్రభుత్వం పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకపోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రోజురోజుకు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక,ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో లౌకిక,ప్రజాస్వామ్యక పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 16 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకిమద్దతు ఇస్తున్నామన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానంలో మాత్రంసిపిఎం పార్టీ స్నేహపూర్వక పోటీ చేస్తుందన్నారు .సిపిఎం పట్టణ కమిటీ సభ్యులుషేక్ సైదులు అధ్యక్షతన జరిగినఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండ వెంకట్ రెడ్డి, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పట్టణ కమిటీ సభ్యులుమామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, మామిడి సుందరయ్య, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, శశిరేఖతదితరులు పాల్గొన్నారు.

# నాగదేవత విగ్రహా ప్రతిష్ఠాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజిగిరి నియోజకవర్గం లోని పటేల్ నగర్ లో నాగదేవత విగ్రహా ప్రతిష్ఠాపన సంధర్భంగా మల్కాజిగిరి లోని సర్దార్ పటేల్ నగర్ లో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ముర్గేష్ , శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, రాములు, నర్సింగ్ బి ఆర్ ఎస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ ఏప్రిల్ 26 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మండలం ఫతేపూర్ ,సురబిర్యాల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ మన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాడిపత్రి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ,నిజామాబాద్ మాజీ గ్రంథాలయ చైర్మన్ మర చంద్ర మోహన్ , జిల్లా డీసీఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఫతేపూర్ శ్రవణ్ రెడ్డి, ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జీవన్ , ఆర్మూర్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి , ఫతేపూర్ పోచన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోమన్ పల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్ రాజేశ్వర్ సురబిర్యాల్ నాయకులు నవీన్ రెడ్డి , లవన్ ఆర్మూర్ మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,మాజి ఎంపిటిసి జన్నపల్లి గంగధర్ ఫతేపూర్ గ్రామ నాయకులు సునీల్ రెడ్డి ప్రవీణ్ దేవేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నిజామాబాద్ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారాచంద్రమోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలను వంద రోజులలోనే నాలుగు గ్యారెంటీలను పూర్తి చేశామని రానున్న రోజుల్లో మిగతా రెండు గ్యారెంటీలను కూడా పూర్తి చేసి బాధ్యత మా కాంగ్రెస్ పార్టీది అని ఉపాధి హామీ కూలీలకు వివరిస్తూ రానున్న రోజుల్లో పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తాడిపత్రి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరడం జరిగింది ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో వందరోజుల లోపే నాలుగు గ్యారెంటీలను పూర్తి చేస్తూ మిగతా రెండు గ్యారెంటీలను కూడా త్వరలోనే పార్లమెంటు ఎలక్షన్ ముగిసిన వెంటనే ఇప్పిస్తామని ఇదే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తాదని చెబుతూ,రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతులకే కాకుండా గృహ అవసరాల కోసం వినియోగించే పేద, మధ్య,తరగతి కుటుంబాలకు కూడా 200 యూనిట్లు వాడుకునే వారికి కరెంటు ఉచితంగా ఇస్తున్నామని, మహిళల కోసం గృహ అవసరాల కోసం వినియోగించ సిలిండర్లు 500 రూపాయలకే ఇస్తున్నామని, రానున్న రోజులలో ఆర్మూర్ నియోజకవర్గానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు సంక్షన్ చేస్తాడని ,గ్రామానికి ఇందిరమ్మాన్ని ఇండ్లు వస్తాయని చెబుతూ, ఫతేపూర్ కోమన్పల్లి సుర్బిరియల్ గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం %చీ=జు+టా% కింద రోడ్లు డ్రైనేజీ లకు మరియు అమ్మ ఆదర్శ్ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు నీటి సదుపాయము అలాగే పాఠశాల గదిలోని చిన్నచిన్న రిపేర్లకు గాను అలాగే బాత్రూమ్లకు బడ్జెట్ సాంక్షన్ చేసిందని, ఇదే కాకుండా చిట్టాపూర్ మెయిన్ రోడ్డు నుండి ఫతేపూర్ సుర్బిరియల్ కొమనపల్లి గంగ వరకు రోడ్డు వేయించామని వచ్చిన కొన్ని రోజులలోనే ఇంత అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరడం జరిగింది. ఫతేపూర్ ,కొమనపల్లి గ్రామంలో తెరాస ,బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజ్గిరి :మల్కాజిగిరి మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫీల్ గూడ ద్వారకామాయి కాలనీలోని శ్రీ నాగేశ్వర సాయినాథ దేవాలయం యొక్క 12వ వార్షికోత్సవం సంధ్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేంకటేశ్వర రావు భాగ్యనంద రావు, మహేష్ గౌడ్ , నరసింహ గౌడ్ , భరత్ , మరియు కమిటీ సభ్యులు బి.అర్.ఎస్ నాయకులు సత్తయ్య ,తదితరులు పాల్గొనడం జరిగింది.

# 20 రోజులుగా అందని తాగునీరు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో తాగునీటి కష్టాలు రోజురోజుకు అధికమవుతున్నాయి. ఏ.బీ.మ్ చర్చి ఎదురుగా ఉన్న పూసల కాలనీలో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. గ్రామానికి దూరంగా ఉండటం ప్రభుత్వ నీటి సరఫరా తప్ప వేరే మార్గం లేకపోవడం వారికి శాపంగా మారింది. సాధారణంగానే ఉదయగిరిలో నాలుగు రోజులకు ఐదు రోజులకు నీరు విడుదలవుతుంది కానీ పూసల కాలనీలో ఏకంగా 20 రోజులుగా తాగునీరు విడుదల కాకపోవడం పై కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగడానికి కానీ స్నానాలు చేయడానికి కానీ దుస్తులు ఉతుక్కోవడానికి కానీ చాలా ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఎంతటి నీటి తీవ్రత ఉన్న ప్రాంతాల్లోనైనా కూడా కనీసం మూడు రోజులకు ఒకసారి నీటిని విడుదల చేస్తారు కానీ ఏకంగా 20 రోజులుగా నీళ్లు లేవని పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగిన వారి మొర ఆలకించే వారే లేరని కాలనీవాసులు అంటున్నారు. ఈ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు తాగునీరు విడుదల చేయాలని కోరుతున్నారు.

# మండుటెండకు ప్రయాణికుల అవస్థలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: మండుటెండల తీవ్రతకు నిలువ నీడ లేక ఉదయగిరి పంచాయతీ బస్టాండులో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సువిశాలమైన బస్సు షెల్టర్ ఉన్నప్పటికీ నిర్వహణ లేక ప్రయాణికులు కూర్చునేందుకు అనుకూలంగా లేకపోవడంతో బస్సుల కోసం ప్రయాణికులు ఎండ లోనే నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొంది. పలువురు మహిళా ప్రయాణికులు శుక్రవారం ఎండ తీవ్రతకు తట్టుకోలేక జియో వారి సిమ్ కార్డులు విక్రయించే టెంట్ లో తలదాచుకున్న పరిస్థితి చూసేవారిని కలచివేసింది. ఉదయగిరి నుంచి వివిధ ప్రాంతాలకు రోజు సుమారు పదివేల మంది పైచిలుకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వారి అవసరాలను గుర్తించిన పలువురు దాతలు స్వచ్ఛందంగా ఉదయగిరి పంచాయతీ బస్టాండ్లోఒక ప్రయాణికుల ప్రాంగణాన్ని నిర్మించారు. చుట్టూ దుకాణాలు పెట్టడం అడ్డుగా బ్యానర్లు కట్టడం వల్ల బస్సులు వచ్చేది వెళ్ళేది అందులో కూర్చుంటే ప్రయాణికులకు అర్థం కాదు. అంతేకాదు ఎలాగో అలా కూర్చుందామనుకున్నా కూడా చెత్తాచెదారం దుమ్ము ధూళి మూగజీవుల వ్యర్థాలతో పంచాయతీ బస్సు షెల్టర్ నిండిపోయి ఉండడంతో కూర్చునే పరిస్థితి లేకుండా పోయింది. 47 డిగ్రీల ఎండ నమోదు అవుతున్నప్పటికీ బస్సుల కోసం నిరీక్షించే ప్రయాణికులకు మంచి నీటి వసతి కల్పించడంలో కూడా అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రయాణికుల్లో మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు కూడా ఉంటారు కాబట్టి అధికారులు తక్షణం స్పందించి ప్రయాణికులకు కూర్చునేందుకు వసతి తాగేందుకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఉదయగిరి ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# తెదేపా జనసేన బిజెపి పార్టీలకు ఓటు వేస్తే ఉరేసుకున్నట్లే కలివెల



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీలకు ఓటేస్తే దళిత దళిత క్రిస్టియన్లు ముస్లిం మైనార్టీలు తమకు తాము ఉరేసుకునట్లేన ని దళిత క్రైస్తవ మహాసభ అధ్యక్షులు కలివేల ఏలుషా కుమార్ పేర్కొన్నారు శుక్రవారం స్థానికపట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం దళిత ఎస్సీ ఎస్టీలకు ఎంతో సహాయ సహకారాలు అందించిందని ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కాకుండా ప్రతిపక్షాలకు ఓటు వేస్తే తమ ఉరితం వేసుకొని దళిత క్రిస్టియన్ ముస్లిం మైనార్టీలను హెచ్చరించారు టిడిపి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ కాకి శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ కే మా మద్దతు అని మాట్లాడడం చాలా బాధాకరమని దళితులకు ఏదైనా న్యాయం జరిగింది అంటే అది ఒక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనేనని కొంచెం ఆలోచించుకొని మాట్లా హితవు పలికారు. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మార్చటంతో పాటు దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిడాక్టర్ ముస్లిం మైనార్టీలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్ కూడా రద్దుచేస్తామని భారతీయ జనతా పార్టీ బహిరంగంగా అంటున్న తెలుగుదేశం పార్టీ జనసేన ఖండించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల తో పాటు పార్టీలకు అతీథియంగా అర్హులైన అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలు పెట్టి బడుగు బలహీన వర్గాలను నడ్డి విరిచారన్నారు. విమర్శించిన కాకి శ్రీనివాసులు పార్టీ మారిన అనంతరం మేకపాటి కుటుంబం చేసిన అభివృద్ధిని మర్చిపోయి విజయ్ సాయి రెడ్డి పై విమర్శించడం నామినేట్ పదవులు ఇవ్వలేదని ఆకస్తో పార్టీ మారడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వనిత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు మాదిగలకు మంత్రి పదవులిచ్చి రెండోసారి కూడా కొనసాగిస్తున్న సంగతి మర్చిపోయి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపీటీసీ లు గొల్లపల్లి తిరుపతయ్య సుభహాన్ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు అశోక్ మహిళ నాయకురాలు తాతపూడి సురేఖ బేబీ వైసిపి నాయకులు ఆక్కుల రెడ్డి మస్తాన్ పెంచలయ్య ఏడుకొండలు సురేష్ సత్యపాల్ మునీర్ పాల్గొన్నారు.

# గురుతర బాధ్యత !!!

## విద్యార్థుల చురుకైన ప్రస్థానానికి ఉపాధ్యాయుల ఆరాటం....
## పల్లెల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల క్యాంపెయిన్......
## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం....



మర్రిపాడు.(ప్రభాకర్ మేకల //వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ప్రగతి పథంలో పల్లెల్లో చురుకైన ప్రస్థానానికి ప్రధాన ఉత్ప్రేరకాలు కావాల్సినవిద్యార్థులు(యువశక్తులు)పాఠశాలవేటలోచతికిలపడుతున్నాయి తమ విద్యార్హతలకు ఏమాత్రం పొంతన కుదరని పాఠశాలల్లో సర్దుకుని అరకొర చదువులతో కునారిల్లుతున్నాయి. అందుకు ముఖ్యకారణం, నైపుణ్యాల కొరతే. "పలకల నుంచి పలుకుల వైపు' మల్లించాలనే దృఢ సంకల్పంతో పిల్లల హృదయం ఎంత నిర్మలంగా ఉంటుందో, అంతటి స్వచ్ఛదనంతోపల్లెల పిల్లల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యపట్ల, అక్కడ సదుపాయల పట్ల అవగాహనా కల్పిస్తూ క్రొవ్వొత్తిలా కరుగుతూ కొంగొత్తగా వెలుగు పంచుతూ తరువులే ఆదర్శంగా భావిస్తూ గురువులా నీడనిస్తూ రేపటి భారత భవితను భద్రంగా పల్లె బడిలో పండిస్తున్నారు పడమటి నాయుడు పల్లి పంచాయితీ కదిరి నాయుడు పల్లి గ్రామానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రవి.ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,రమేష్, విజయ్ భాస్కర్ రెడ్డి , శివయ్య, విజయారెడ్డి,శ్రీనివాసులు,, వెంకటరమణయ్య నాగేశ్వర్రావు. కదిరి నాయుడు పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యా బోధన పై అక్కడ పాఠశాల లో విద్యార్థులకు అందె సౌకర్యాలపై పల్లెలో విద్యార్థులకు అవగాహనా కల్పిస్తున్నారు. ఎన్. ఆర్ ఐ సహకారం తో విద్యార్థులకు స్కూల్ కు వెళ్ళడానికి ఆటో సౌకర్యం కల్పిస్తున్నట్టు విద్యార్థులకు తెలియజేస్తున్నారు. చుట్టూ ఉన్న మజర గ్రామలైన కొత్తూరు, కుంటనేల్లిపాడు, అనంతపురం, పడమటి నాయుడు పల్లి గ్రామాల



విద్యార్థులు నడిచి వెళ్లే పరిస్థితి లేకుండా నేరుగా స్కూల్ దగ్గరకు చెరుకొనే అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు అవగాహనా కల్పిస్తున్నారు నాణ్యమైన ఆహారం, భోజనశాల, విశాలమైన ప్రాంగణం, కంప్యూటర్ పరిజ్ఞానం విద్యా విధానం, ఉత్తమ ఉపాధ్యాయులు, టెక్నాలజీ ని అందిపుచ్చు కొనే పరిజ్ఞానం పాఠశాల లో పదవ తరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణలు అయిన ముగ్గురు ఉత్తమ విద్యార్థులకు ఉన్నత చదువులకు(రెండు సంవత్సరాలు )స్కాలర్షిప్ అవకాశం కల్పిస్తున్నట్లు విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహనా కల్పించారు. విద్యా బోధనకు వచ్చి విద్యార్థుల సేవకై అక్షర విల్లంబులు సిద్ధం చేసుకునే గురుతర బాధ్యతను అక్షరబద్ధం చేస్తున్న గురువులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# ప్రపంచంలో మానసిక ప్రశాంతతను మించినది మరొకటి లేదు



**శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం పీఠాధిపతి విద్యాశంకర భారతి మహాస్వామి**

**సంతోషిమాత దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన మానసా దేవి విగ్రహాన్ని ఆవిష్కరించిన స్వామీ**

సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 26 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ప్రపంచంలో మానసిక ప్రశాంతతకు మించినది మరొకటి లేదని పుష్పగిరి పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య మహాస్వామిజి తెలిపారు శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మానస దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుద్దేశించి మాట్లాడారు. పరమశివుడు ఒకానొక సమయంలో వైరాగ్యంతో ఉంటూ ఒకేసారి అమితానందాన్ని పొందడంతో మానసా దేవి ఉద్భవించిందని తెలిపారు. మనిషిలో ఆర్థిక ఆరోగ్య ఉద్యోగ ఎన్ని రంగాల్లోనైనా తృప్తిగా ఉన్న మానసిక ప్రశాంతత లేకపోతే ఆ జీవితానికి మనుగడ లేదన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతలను అలవర్చుకోవాలన్నారు. కలియుగంలో నామస్మరణతోనే మోక్షం కలుగుతుందని తెలిపారు. దేవాలయాలు అభివృద్ధి చెందాలంటే భజన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మరింత అభివృద్ధి చేసి భక్తులు అధికంగా వచ్చే విధంగా కృషి చేయాలని కమిటీ వారికి తెలిపారు. ఇంతకుముందు స్వామీజీని దేవాలయ ప్రధాన అర్చకులు శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి నూతన ఫస్ట్ వస్త్రములు అలంకరింపజేసి ఉద్యాపన వ్రతం, మహిళలచే ఒడిబియ్యం, మంగళ హారతులు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా, శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, కమిటీ సభ్యులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, భేలిదే అశోక్ , పబ్బ ప్రకాశ రావు, కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య నామిరెడ్డి పాపిరెడ్డి దేవరశెట్టి సోమయ్య ముదిరెడ్డి లింగారెడ్డి, గోపారపు రాజు, బ్రాహ్మ0డ్లపల్లి దేవి దత్తు, బోనగిరి విజయకుమార్, నూక రవి శంకర్ ,శివ ప్రసాద్ , జగదీశ్వరి,దేవాలయ అర్చకులు ఇరువ0ట్టి శివరామకృష్ణ శర్మ, భట్టారం వంశికృష్ణ శర్మ, ధరూరి కృష్ణమాచార్యులు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తది తరులు పాల్గొన్నారు

# నూతన ఆలయం నూతన ఆలయ ప్రతిష్ట లో పాల్గొన్న రఘురాంరెడ్డి



వాస్తవ తెలంగాణ కూసుమంచి: రాములోరికి మొక్కి గంగమ్మ ను పూజించి. -మల్లేపల్లిలో ఆలయాల ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగలేటి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి కూసుమంచి: మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుల వేదాశీర్వచనం పొందారు. అనంతరం ఇదే గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ వేడుక కు హాజరై.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి..మొక్కుకున్నారు. ఈనూతన ఆలయం నూతన ఆలయ ప్రతిష్ట లో పాల్గొన్న రఘురాంరెడ్డి కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు నెల్లూరి భద్రయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవి, , రామ్మూర్తి నాయక్, హఫీజ్ ఉద్దీన్, కొప్పుల చంద్రశేఖర రావు, శ్రీనివాసరెడ్డి, తమ్మినేని నవీన్, సూర్య నారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, సెట్ రామ్ నాయక్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన జంటను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



వాస్తవ తెలంగాణ కూసుమంచి: కూసుమంచి లోక్యాతండా లో జరుపుల కృష్ణ కుమార్తె వివాహాని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850